



19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 9 నవంబర్ 2025 పేజీలు 8


## పట్టాణాభివృద్ధిలో...

# ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

- పట్టణాభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళికతో పాటు ప్రజల సహకారం అవసరం
- ప్రపంచ టౌన్ ప్లానింగ్ దినోత్సవ కార్యక్రమంలో టీపీవో వసీమ్ బేగ్ పిలుపు




వివరాలు 2లో

### తహసీల్దార్ మనోహర్ సంతకాలపై

# విచారణ జరిపించండి

## కాసులకు కక్కుర్తి పడి రెవిన్యూ రికార్డులు తారుమార్..?



జగ్గయ్యపేట నవంబర్ 8 మేజర్ న్యూస్ : జగ్గయ్యపేట డిప్యూటీ తహసీల్దార్ మనోహర్ ను ఇన్చార్జి తహసీల్దార్‌గా ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. వచ్చిన అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కాసులకు కక్కుర్తి రెవిన్యూ రికార్డులను తారుమారు చేసి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ ప్రాంత ప్రజలు తెలుపుతున్నారు. ఈయన అవినీతిపై జిల్లా అధికారులకు ఆధారాలతో సహా అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యం ఏమిటా అనే ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు. తహసీల్దార్ మనోహర్ అవినీతిలో ఉన్నతాధికారులకు కూడా ముడుపులు అందుతున్నాయని ఆరోపణలకు అద్దం పడుతుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని గౌరవరం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ఆర్ఎస్ నెంబర్ 6/2 ఏలో సుమారు కోటి రూపాయల విలువ చేసే అట్టల తయారీ ఫ్యాక్టరీకి సంబంధించిన బాయిలర్ నిర్మాణం జరిగి ఉన్నది. దీనిలో 99 సెంట్లు భూమి కాకతీయ పేపర్స్ లిమిటెడ్ పేరున ఉన్న స్థలానికి జగ్గయ్యపేట తహసీల్దార్ మనోహర్ కమర్షియల్ భూమిని వ్యవసాయ భూమిగా నిర్ధారణ చేసి తగిన రెవెన్యూ హక్కు పత్రాలను ది. 10-03-2025 వ తేదీన మంజూరు చేసి ఉన్నారు. దీని ఆధారంగా లబ్ధిదారుడు వెంటనే ది. 15-03-2025 వ తేదీన విక్రయ దస్తావేజు చేయడం జరిగింది.

మిగతా 2లో...



### పథకాల స్ఫూర్తికి అనుగుణంగా

# అభివృద్ధి అడుగులు

- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలు
- జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపైనా ప్రత్యేక దృష్టి
- ఆయుష్మాన్ భారత్-డా. ఎన్టీఆర్ వైద్య సేవతో విస్తృత సేవలు
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగానూ జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రణాళికలు
- 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** పథకాల స్ఫూర్తిని పూర్తిస్థాయిలో అర్థంచేసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రధానమని.. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలుకావాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి వైద్య ఆరోగ్యం, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్‌లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జననీ సురక్షా యోజన (జేఎస్‌వై), జననీ శిశు సంరక్ష కార్యక్రమం, ఆయుష్మాన్ భారత్ – ప్రధాని

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

### తహసీల్దార్ మనోహర్ సంతకాలపై
# విచారణ జరిపించండి

దీనివలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చలానా రూపంలో గజాలలో చెల్లించాల్సిన ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ఫీజు నుండి తప్పించారు. వ్యవసాయ భూమిగా తక్కువ ఫీజుతో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దాంతో గజాలలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన సుమారు 22 లక్షల రూపాయలకు బదులు కేవలం వ్యవసాయ భూమిగా సుమారు రెండు లక్షల 20 వేల రూపాయలు మాత్రమే చలానా రూపంలో చెల్లించి మిగిలిన సొమ్మును ఎగనామం పెట్టించి ప్రభుత్వానికి తీవ్ర నష్టం కలిగించారు. నందిగామ సబ్ రిజిస్టర్ కార్యాలయం ద్వారా గజాలలో ధర నిర్ణయించగా ఎనీవేర్ పేరుతో జగ్గయ్యపేట సబ్ రిజిస్టర్ వారు ఎలాంటి పరిశీలన చేయకుండా వ్యవసాయ భూమి గానే రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. తహసీల్దార్ తీరుతో ప్రభుత్వానికి భారీ స్థాయిలో నష్టం వాటిల్లిందని ఈ నష్టాన్ని ఆయన ద్వారా రికవరీ చేయాలని అలాగే తన విధులను ఇష్టానుసారంగా ఉపయోగిస్తున్న తహసీల్దారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని రద్దు చేయాలని వారు కోరుతున్నారు. ఈ విధంగా జరిగిన సంఘటనపై ఇరుపార్టీలవారు కోర్టులో దావా వేయటంతో కోర్టు కమిషన్ ద్వారా విచారణకు ఆదేశించినట్లు సమాచారం. దీనిపై శనివారం కమిషన్ విచారణకు రావడం తో సమాచారం తెలిసిన పాత్రికేయులు న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లగా కమిషన్ వాయిదా వేసినట్లుగా తెలుస్తుంది. ఈ విధంగా జగ్గయ్యపేట తహసీల్దార్ మనోహర్ కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆదాయానికి దండి కొడుతూ అనేక అక్రమాలకు పాల్పడుతూ ఉన్నాడని తహసీల్దార్ మనోహర్ పై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

### ఇళయరాజా లైవ్ కాన్సర్ట్‌ను ఆస్వాదించిన ప్రజాప్రతినిధులు





**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా ఇంది రా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శని వారం నిర్వహించిన మ్యూజికల్ లైవ్ కాన్సర్ట్‌కు డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు, ఎంపీ కేశినేని శివనాథ్, మం త్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు హాజరయ్యారు.. అద్యం తం ఇళయరాజా స్వరసరాగాలను ఆస్వాదించారు.



# ప్రతి పౌరుడు పట్టణాభివృద్ధిలో భాగస్వామి కావాలి




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పట్టణాభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళికతో పాటు ప్రజల సహకారం మీద ఆధారపడి ఉంటుందని, ప్రతి పౌరుడు పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పట్టణాభివృద్ధి ఆఫీసర్ వసీమ్ బేగ్ పిలుపునిచ్చారు. ప్రపంచ టౌన్ ప్లానింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్.టి.సి. కాలనీలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియం సొసైటీ – ఫన్ టైమ్స్‌లో ప్రజలకు పట్టణాభివృద్ధి పై అవగాహనా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ డైరెక్టర్ అజయ్ కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వసీమ్ బేగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా టీపీవో వసీమ్ బేగ్ మాట్లాడుతూ, పట్టణ ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పట్టణాభివృద్ధి పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మీరు ఒక భవనానికి సంబంధించి ప్లాన్ తీసుకొనే క్రమంలో దళారులను నమ్మి మోసపోవద్దని, అధికారుల సలహాలు సూచనలు తీసుకొని ప్లాన్ ను సులువుగా పొందవచ్చన్నారు. అదేవిధంగా ప్రతి పౌరుడు పట్టణాభివృద్ధిలో భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. అనంతరం తమ ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి అంశాలు, సమస్యలపై చర్చించారు. కాలనీవాసుల పలు ప్రశ్నలకు సమాధానాలిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. అదేవిధంగా ప్రణాళికాబద్ధమైన పట్టణాభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫన్ టైమ్స్ కాలనీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు

# పథకాల స్ఫూర్తికి అనుగుణంగా అభివృద్ధి అడుగులు



(మొదటిపేజీ తరువాయి)

జన్ ఆరోగ్య యోజన తదితర పథకాలతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే జల్ జీవన్ మిషన్, అమృత్ పథకాలకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, పురోగతికి అవసరమైన కార్యాచ రణపై సూచనలు చేశారు. బహుళ ప్రయోజనాల పీఎం సూర్యఘర్ పథకం అమల్లోనూ మరింత చొరవ చూపాలన్నారు. సమీక్షా సమావేశం అనంతరం లంకా దినకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో100 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని.. జననీ సురక్షా యోజన ద్వారా ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో 1,685 మందికి, పట్టణ ప్రాంతాల్లో 924 మందికి లబ్ధి చేకూరిందన్నారు. అదేవిధంగా జననీ శిశు సంరక్ష కార్యక్రమం ద్వారా ఉచిత పౌష్టికాహారం, మందులు, వైద్య పరీక్షలు వంటి సేవలు అందుతున్నాయన్నారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టిసారిస్తోందని.. ఈ క్రమంలో మాతా శిశు మరణాల రేటును తగ్గించడంపై అధికారులకు సూచనలు చేసినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ కార్యక్రమం కింద జిల్లాలో జగ్గయ్యపేట, ఎ.కొండూరు, తిరువూరులో డయాలసిస్ సేవలు అందుతున్నాయని.. మొత్తంమీద 20 కేం ద్రాల ద్వారా ఈ సేవలు అందుతున్నాయన్నారు. ఎ.కొండూరు ప్రాంతంలో డ యాలసిస్ సేవల విస్తృతికి చర్యలు తీసుకుంటున్నట్లు లంకా దినకర్ వెల్లడించారు.

**సమన్వయ శాఖల సమష్టి కృషి**

చిన్నారులు, గర్భిణీల్లో రక్తహీనత సమస్యలు లేకుండా చూడటంలో ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ – ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన – డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా జిల్లాలో ఏప్రిల్ 1 నుంచి చూస్తే ఇప్పటివరకు రూ. 58 కోట్ల విలువైన వైద్య సేవలు అందాయన్నారు. 108 వాహనాలు (28) 104 వాహనాలు (21), 102 వాహనాలు (20) ద్వారా సేవలందుతున్నాయని.. 108 వాహనాలకు సంబంధించి రెస్పాన్స్ టైమ్‌ను తగ్గించేందుకు నిరంతర పర్యవేక్షణ, సమన్వయం అవసరమని అధికారులకు సూచించినట్లు తెలిపారు. 104 వాహనాల ద్వారా ప్రతిగ్రామంలోనూ నెలకు రెండుసార్లు స్థానికులకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సిద్ధార్థ వైద్య కళాశాల అభివృద్ధి కార్యకలాపాలపైనా చర్చ జరిగిందని.. పీఎం స్వాస్థ్య సురక్షా యోజన (పీఎంఎస్ఎస్‌వై) ద్వారా రూ. 150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి చేయడం జరుగుతోందని, ఈ పనులు కూడా చివరిదశలో ఉన్నట్లు తెలిపారు. బహుళ అంశాల్లో పరిశోధన విభాగం ద్వారా 17 రకాల ప్రాజెక్టులపై పనిచేస్తున్నట్లు వివరించారు. ఆడిటోరియం అభివృద్ధికి దాదాపు రూ. 9 కోట్లు అవసరమవుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపినట్లు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సాధనకు సురక్షిత తాగునీరు కూడా ఒక కీలక అంశమని.. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి మొత్తం పరిస్థితిని చక్కదిద్దుకుంటూ ముందుకెళ్లడం జరుగుతోందని, రూ. 500 కోట్ల మేర ఉన్న ప్రాజెక్టు వ్యయం నేడు రెండు వేల కోట్లు వరకు అవుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధికారులు సరైన సమాచారం, ప్రణాళికలతో సిద్ధం కావాలని సూచించినట్లు తెలిపారు. వీఎంసీ పరిధిలో అమృత్ 1.0 కింద దాదాపు రూ. 100 కోట్లతో చేపట్టిన పనులు పూర్తికావొస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగానూ తాగునీటి సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమల్లోనూ వేగం పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. త్వరలో ప్రత్యేకంగా జిల్లాకు సంబంధించి విద్యా శాఖపై సమీక్ష నిర్వహించనున్నట్లు లంకా దినకర్ వెల్లడించారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎ.విద్యాసాగర్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ సమన్వయ అధికారి డా. జె.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ బిట్రగుంట ఆలయాన్ని గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం

**రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధిని ఒక బాధ్యతగా తీసుకున్నాం**

**ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం**

**ప్రైవేటు ఆలయాలను పర్యవేక్షించేలా దేవాదాయ శాఖకు బాధ్యతలు అప్పగించే ఆలోచన చేస్తున్నాం**

**కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం**

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**రూ.5.38 కోట్లతో బిట్రగుంట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**విజయవాడ మేజర్ న్యూస్ :** కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. శనివారం సాయంత్రం కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి తో కలిసి ఆలయంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. రూ 2 కోట్లతో నిర్మించనున్న ధ్యాన మందిరం, రూ. 2 కోట్లతో కళ్యాణ మండపం, 35 లక్షలతో కళ్యాణ కట్ట, 23 లక్షలతో రథశాల, గరుత్మంతుని విగ్రహం ఏర్పాటు మొదలైన రూ. 5.38 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత ఆలయంలోని వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రికి ఆలయ అర్చకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ద్వారకా తిరుమల వంటి గొప్ప క్షేత్రంగా కొండ బిట్రగుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మంత్రిగా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ఆశీస్సులు తీసుకొని, ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. దేవాదాయ శాఖ, దాతల నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఒక్కరోజే 5.38 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. కావలి నియోజకవర్గం లో 73 ఆలయాలకు ధూపదీప నైవేద్యం స్కీం ద్వారా ప్రతి నెల 10,000 అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పలు ఆలయాల అభివృద్ధి గురించి చర్చించారని, త్వరలోనే ఆలయాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**కాశీబుగ్గ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు : మంత్రి ఆనం**

ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ప్రైవేటు ఆలయాలను నిర్వాహకులు నిర్మించే సమయంలో ఆగమ శాస్త్రం ప్రకారం వాస్తు నిర్మాణాలు ఉండేలా, ఉత్సవాల సమయంలో ఏర్పాట్లు పర్యవేక్షించేలా దేవాదాయ శాఖకు బాధ్యతలు అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధిని ఒక బాధ్యతగా తీసుకున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వంటకాలువలో గల్లంతైన యువకుడు మృతి



**ప్రమాదం జరిగిన 23 గంటలకు లభ్యమైన మృతదేహం**

**చిన్న యాదరకు ఆరు కిలోమీటర్ల దూరంలో లభించిన మృతదేహం**

**పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించిన పోలీసులు**

**కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్న కుటుంబ సభ్యులు**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** బందరు మండలం చినయాదర గ్రామంలోని పంట కాలువలో గల్లంతైన అయ్యప్ప భక్తుడు మృతదేహాన్ని పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించారు. చినయాదర గ్రామానికి చెందిన రాసంశెట్టి సుధాకర్ (24) తన స్నేహితులతో కలిసి ఇటీవల అయ్యప్ప మాల ధరించాడు. ప్రతిరోజులానే శుక్రవారం సాయంత్రం పీఠం వద్ద పూజ చేసుకునే కార్యక్రమంలో భాగంగా పంట కాలువలో స్నానం ఆచరించేందుకు తోటి అయ్యప్పలతో కలిసి వెళ్ళాడు. అయ్యప్పలంతా స్నానం ఆచరించి పూజ నిమిత్తం పీఠం వద్దకు చేరుకున్నారు. పూజా కార్యక్రమం ప్రారంభంలో సుధాకర్ లేకపోవడాన్ని గమనించిన తోటి అయ్యప్పలు అనుమానంతో హుటాహుటిన వంటకాలువ వద్దకు వెళ్లారు. పంట కాలువ గట్టుపై సుధాకర్ ద్విచక్ర వాహనం ఉండడంతో పాటు అతని దుస్తులు గట్టుపైన కనిపించాయి. మరింత అనుమానం వచ్చిన అయ్యప్పలు విషయాన్నీ కుటుంబ సభ్యులతో పాటు గ్రామ పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. సుధాకర్ వంటకాలవలో గల్లంతయినట్లు తెలుసుకున్న గ్రామ పెద్దలు కాలువ వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. జరిగిన సంఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి గాలింపు చర్యలు చేపట్టగా చిన్నయాదర గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరంలోనీ కొత్త వాడపాలెం 9/8 కాలువ వద్ద రెస్క్యూ టీం సిబ్బంది సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. పంట కాలువలో పడి సుధాకర్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా విలపించారు. సుధాకర్ మృతితో చిన్న యాదర గ్రామం ఒక్కసారిగా విషాదంలో మునిగిపో యింది. మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మచిలీ పట్నం సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహా న్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు రూరల్ ఎస్సై నాగరాజు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**పామర్రు మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకున్న బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అందజేశారు. మండల పరిధిలోని జుజ్జువరం గ్రామానికి చెందిన లంకపల్లి ఝాన్సీ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఆమెకు మంజూరైన 51 వేల రూపాయల చెక్కును స్వయంగా ఎమ్మెల్యే కుమార్ రాజా బాధితురాలి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిని గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పిఎసిఎస్ చైర్మన్ జోగి గంటయ్య, పార్టీ నాయకులు పసుపులేటి రాంప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు పసుపులేటి నాంచారమ్మ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు దుస్తులు పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని గ్రేస్ వైద్యశాల సౌజన్యంతో ఆటో డ్రైవర్లకు శనివారం దుస్తుల పంపిణీ జరిగింది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రేపల్లె ఆటో పాయింట్ ఆటో కార్మికులు 50 మందికి గ్రేస్ వైద్యశాల యాజమాన్యం అందించిన దుస్తులను ఆసుపత్రి ప్రతినిధులు పసుపులేటి కృ ష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు, పసుపులేటి మహేష్లు ఆటోయూనియన్ నేతలు వెనిగళ్ల వసంతరావు, మహమ్మద్ కరీముల్లా, రావుల దావీద్లతో కలిసి కార్మికులకు పంపిణీ చేశారు. ఆటో కార్మికులకు దుసు బిలు అందించిన గ్రేస్ హాస్పటల్ యాజమాన్యానికి సీఐటీయూ తరపున అభినందనలు తెలిపారు.

## కాపుల వన భోజన మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో ఆదివారం జరిగే కాపు కుటుంబీకుల కార్తీక వన భోజన మహోత్సవ ఏర్పాట్లను నియోజకవర్గ జనసేన ఇన్ఛార్జ్, డీ సీ ఎం ఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరికీ అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. వన మహోత్సవానికి వచ్చే వారికి మంచి ఆతిథ్యం ఇవ్వాలన్నారు.

## 12న తహశీల్దార్ ఆఫీస్ వద్ద వైసీపీ నిరసన కార్యక్రమం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈ నెల 12న మచిలీపట్నం తహశీల్దార్ ఆఫీస్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) కోరారు. నిరసన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు సాలార్ దాదా, మేకల సుబ్బన్న, శీలం బాబ్జీ, గాజుల భగవాన్, చిటికిన నాగేశ్వరావు,టీ.వరప్రసాద్, గూడవల్లి నాగరాజు,మొహమ్మద్ సాహెబ్, వన్నెంరెడ్డి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఆణిముత్యాలు







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బందరు మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన పోటీలలో ముగ్గురు విద్యార్థినులు తమ ప్రతిభను చాటి భళా అనిపించుకున్నారు. స్థానిక గర్ల్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎస్ వాగ్దేవి ప్రథమ స్థానాన్ని, 9వ తరగతి చదువుతున్న జె.సహస్ర ద్వితీయ స్థానాన్ని, సాధించారు.తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతేపల్లిలో 9వ తరగతి చదువుతున్న జే. దుర్గా శ్యామల సాధించింది. వీరికి రాజ్యాంగ దినోత్సవం నాడు బహుమతులు అందిస్తామని, మచిలీపట్నం ఎంఈఓ ఎం.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బహుమతులు పొందిన విద్యార్థినులను,ఎంఈఓ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని గంగినేని పాలెం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన సాయాన్ని జి కొండూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు లంక నాగేశ్వరావు చేతుల మీదుగా గంగినేని పాలెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన సైదులకు సీఎం రిలీఫ్ ఫండ్ 23400 రూ ఈ చెక్కును పంపిణీ చేసినట్లు వారు తెలిపారు కొమ్మనబోయిన సైదులు వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మైలవరం శాసనసభ్యులు వసంతులందరి కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ పిఎసిఎస్ అధ్యక్షులు మంగళంపాడు వెంకటేశ్వరరావు కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నం శెట్టి శ్రీనివాసరావు కోపూరు చిట్టిబాబు గోరు గుంట్ల జోషి ఆల నరసింహారావు సాంబయ్య రామకోటయ్య, తెలుగు యువత కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న సునీల్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే





**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలం దోసపాడు గ్రామానికి చెందిన ముల్పూరి సునీల్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని శ్రీనివాసరావు (స్వామి) 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా సునీల్ కు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన స్వామిని ఎమ్మెల్యే కుమార్ రాజా అభినందించారు.

## కులదూషణ కేసులో ఇద్దరికి మూడు సంవత్సరాల జైలు

**పామర్రు మేజర్ న్యూస్ :** కులం పేరుతో దూషించడమే కాక దాడి చేసి గాయపరిచిన కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారని పామర్రు ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం 2020 జనవరి 6వ తేదీన పామర్రు చాట్లవానిపురంకు చెందిన కొక్కిలిగడ్డ వినోదరావు పామర్రు సెంటర్లో ఉండగా పామర్రు కు చెందిన బూరగడ్డ మణికంఠ రామకృష్ణ, మామిళ్ళ పవన్ కళ్యాణ్ అనే వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి వినోదరావును ఢీకొన్నారు. అదేమని ప్రశ్నించినందుకు అతనిపై మోటార్ సైకిల్‌కీ చైన్‌తో దాడి చేసి గాయపరచడమే కాక కులం పేరుతో దూషించినట్లు బాధితుడు పామర్రు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎ. గణేష్ కుమార్ కేసు నమోదు చేశారు. దీనిలో దర్యాప్తు అధికారిగా అవనిగడ్డ అప్పటి డిఎస్పి ఎం.రమేష్ రెడ్డి 12 మంది సాక్షులను విచారించి మచిలీపట్నం ఎస్సీ, ఎస్టీ కోర్టులో చార్జి షీటు దాఖలు చేశారు. అనంతరం గుడివాడ ప్రస్తుత డిఎస్పి వి. ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో పామర్రు ఎస్సై రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబుల్ పి.భోగేశ్వరరావు సాక్షులను ఏపీపీ లంకె వెంకటేశ్వరరావు ఎదుట ప్రవేశపెట్టారు. ఇందులో తొమ్మిది మంది సాక్షులను ఏపీపీ భోగేశ్వరరావు మచిలీపట్నంలోని ఎస్టీ ఎస్సీ అండ్ ఎస్టీ కోర్టులో హాజరు పరిచి వాదనలు వినిపించారు. ఈ వాదనలు విన్న ఎస్సీ ఎస్టీ కోర్టు, ఏడవ అదనపు జిల్లా జడ్జి బి.భానునాయక్ నేరం రుజువు కావడంతో నిందితులిద్దరికీ మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 7 వేల రూపాయిల వంతున మొత్తం14 వేల రూపాయలు జరిమానాలను విధిస్తూ తీర్పు వెల్లడించారు.

## విజయశంఖారావాన్ని జయప్రదం చేయాలి



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** సనాతన సంస్కృతి వైశిష్ట్యాన్ని తెలియజేసేందుకు శివశక్తి ఫౌండేషన్ కృషి చేస్తున్నదని ధర్మప్రచారక్ యడవల్లి పాండురంగారావు తెలిపారు.శివశక్తి దశ వర్ష విజయ శంఖారావం సందర్భంగా శనివారం రంగన్నగూడెం,రేమల్లె గ్రామాలలో నిర్వహించిన హనుమాన్ చాలీసా కార్యక్రమంలోఆలయ అర్చకులులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేసిన వీర మహిళలకు నీరాజనాలు. శివశక్తి ఆధ్యాత్మికంగా చైతన్య వేదిక కార్యమైన మహిళ సురక్ష గౌరవంలో భాగంగా మన హిందూ మహిళలు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారని అన్నారు. శివశక్తి కార్యక్రమాల గురించి వివరిస్తూ దశవార్షిక మహోత్సవాల ఆహ్వానపత్రికను మంగళవారం అందజేశారు. విజయవాడలో డిసెంబరు 14వతేదీన నిర్వహించే శివశక్తి దశవార్షిక విజయశంఖారావ బహిరంగసభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నరసింహారావు(నర్సి), వెంకటలక్ష్మి, ఎస్సీ ఎస్టీ యూత్ కన్వీనర్ బేతపూడి పవన్ కుమార్,కొలుసు బలరాం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసిన టాలీవుడ్ అగ్ర నిర్మాత సి.అశ్వినీదత్

**విజయవాడ మేజర్ న్యూస్ :** వైజయంతీ మూవీస్ అధినేత, ప్రముఖ నిర్మాత చల సాని అశ్వినీదత్ శని వారం ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిశా రు. గురునానక్ కాల నీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌కి విచ్చేసిన నిర్మాత సి.అశ్వినీదత్ కు ఎంపీ కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఛాంబర్ లో వున్న టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుద్దా వెంకన్నలను కూడా నిర్మాత సి.అశ్వినీదత్ కలవటం జరిగింది. విజ యవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ చేస్తున్న కృషిని నిర్మాత సి.అశ్వినీదత్ అభినందించారు. ఏసీఏ అధ్యక్షుడిగా రాష్ట్రంలో క్రికెట్ రంగం అభివృద్ధి కోసం కేశినేని శివనాథ్ ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం వీరంతా కలిసి సరదాగా కాసేపు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు.

## జీవన్ పాలసీభీమ పైకం అందజేత



**పెడన / గూడూరు, మేజర్ న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన విన్నకోట సాంబశివరావు ఇటీవల ప్రమాదంలో మరణించడంతో, సాంబశివరావు సంబంధించిన జీవన్ పాలసీ క్లైమ్‌ను అతని కుమారుడు పవన్ కళ్యాణ్‌కి అందజేయడం జరిగిందని మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ బి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సాంబశివరావు కుమారుడికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రమాదవశాత్తు సాంబశివరావు మరణించడంతో అతను తీసుకున్న జీవన్ పాలసీ క్లయము క్లైయిమ్ మొత్తం రూ. 5,42,338/-ను ఆయన కుమారుడుకి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాధ్, ముంగర వీరబాబు, మల్లవోలు పోస్టుమాస్టర్ నాగమయ్య, ఇతర మల్లవోలు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లవోలు గ్రామ ప్రజలు తపాలా శాఖ అధికారులకు తమ జీవిత భద్రత కోసం చేస్తున్న సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### ఎస్సై లక్ష్మణుడు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి లక్ష్మణుడు అన్నారు. విజయవాడ రూలర్ నున్న పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఏ కొండూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలు, మైనర్ల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. పాత కక్షాలతో గొడవలు పడరాదని గ్రూప్ తగాదాలు పెట్టుకోవద్దన్నారు. ప్రతి పౌరుడు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. కోడి పందాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ప్రజల నుండి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

# రైతులకు న్యాయం చేసేందుకు అహర్నిశలు కృషిచేస్తా

### రైతుల పరిస్థితి పవన్ కళ్యాణ్, అచ్చెంనాయుడు దృష్టికి తీసుకువెళ్లా

### చల్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రైతులకు న్యాయం చేసేందుకు అహర్నిశలు కృషిచేస్తానని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టంచేశారు. శనివారం చల్లపల్లి సొసైటీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, మొంథా తుఫాను ప్రభావానికి పడిపోయిన చేలు మాత్రమే కాకుండా, నిలబడి ఉన్న చేలలో కూడా దిగుబడి తగ్గే అంశాన్ని తాను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెంనాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వారిద్దరూ పంటనష్టం అంచనాలలో మానవతా ధృ కృధంతో రైతులకు వెసులుబాటు కల్పించి న్యాయం జరిగేలా చూస్తామని హామీఇచ్చారని చెప్పారు. కోతల సమయంలో తుఫాన్లు, వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ సూచనల నేపథ్యంలో రైతులెవరూ అధైర్యపడవద్దని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. అవనిగడ్డ నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారిత నియోజకవర్గం కావటంతో ఇక్కడి రైతులకు ప్రాధాన్యత ఇచ్చి రక్షించుకుంటామన్నారు. రైతులకు వీలైనంత మేరకు ప్రభుత్వం ద్వారా చేయగలిగిన సహాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం కనీసం పంటకాలువలు, మురుగు కాలువలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించటంతో నెలకొన్న సమస్యలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కారం చేశామన్నారు. ధాన్యం సొమ్ము 48 గంటల్లోపు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తడిచిన ధాన్యం, మొక్కజొన్న పంటను ఆఫ్లైన్ పేరుతో తరలించి సకాలంలో ఆన్లైన్ చేయకుండా సొమ్ము సకాలంలో ఇవ్వకుండా రైతాంగాన్ని నానాబాధలు పెట్టిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన ధాన్యం బకాయిలు కూడా తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిన ఘనత తమకే దక్కిం దన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరువోలు బుచ్చిరాజు, నియోజకవర్గ యువనేత మం డలి వెంకట్రామ్, మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, ఏవో కె.మురళీకృష్ణ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు, సీఈవో తోట కృష్ణారావు, డైరెక్టర్లు వేముల హరికృష్ణ, నేతలు షేక్ నబీఘోరీ, మోర్ల శివ, ఏపి.చంద్రశేఖరరావు, అంబటి భువనేశ్వరరావు, ఉరిమి మణికాంత్, మిరియాల జితేంద్ర, రావి రాజు, మాజేరు సీఈవో చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. నారాయణ సేవాసమితి వారి గోపాలమిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా ధాన్యం కొనుగోలు జరుగనుంది. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్, మాలెంపాటి రంగారావులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ కోసం అధికార పార్టీలో పోటీ

### మైనార్టీ నుంచి నలుగురు నామినే షన్లు

### జనసేన, బీజేపీ నుంచి ఒక్కోక్కరు పోటీ

### ముగ్గురికి మాత్రమే అవకాశం

### వసంత నిర్ణయం కోసం ఎదురుచూపులు




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో కో ఆప్షన్ పదవుల కోసం అధికార పార్టీలో తీవ్ర పోటీ నెలకొని ఉంది. మొత్తం 9 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అధికార టీడీపీ నుంచి మైనార్టీ కోటాలో నలుగురు నామినేషన్లు వేశా రు. ఇబ్రహీంపట్నంకు చెందిన షేక్ మాబు, కుటుం బం నుంచి ఒక్కరూ, కొండపల్లికి చెందిన హైదర్, అప్సర్ లు, టీడీపీకే చెందిన కరిమికొండ బాలాజీలు నామినేషన్లు వేశారు. జనసేన నుంచి యర్రంశెట్టి నాని, బీజేపీ నుంచి పచ్చిగ్ళ్ల కీర్తిలు నామినేషన్లు వేశారు. కూటమి పొత్తులో భాగంగా జనసేనకు ఒక్కటీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీడీపీ నుంచి బాలాజీకీ ఒప్పందంలో భాగంగా తప్పకుండా ఇస్తారు. మైనారిటీ నుంచి ఎవరికి ఇస్తారనే దాని పై పార్టీలో చర్చ జరుగుతుంది. మాబు తనకు తప్పకుండా అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. అప్సర్, హైదర్ కూడా తమకు కూడా అవకాశం ఇవ్వాలని పార్టీ నీ కోరుతున్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి పోటీ చేయడం కూడా ఇప్పుడు చర్చగా మారింది. ముగ్గరికి మాత్రమే అవకాశం ఉండటంతో వసంత ఎవరీ వైపు మొగ్గు చూపుతారో చూడాలి.

# కార్యకర్తలకు ప్రమాదం సంభవిస్తే పార్టీ అండగా ఉంటుంది

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, అటువంటి కార్యకర్తలకు ప్రమాదం సంభవిస్తే పార్టీ అండగా నిలబడుతుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని జుర్ఘువరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుర్చేటి రాజా రవికుమార్ మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ నుండి విడుదలైన ఐదు లక్షల భీమా చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని కోరారు. పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ చేయడం ద్వారా సభ్యత్వం ఉన్నవారికి ఎటువంటి ప్రమాదం సంభవించినా పార్టీ అండగా కుటుంబ సభ్యులను ఆదుకుంటుందనే విషయం మరోసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొనే రవి మృతిచెందడం ఎంతో బాధాకరమన్నారు. ఎంతో మంచి వ్యక్తిగా అందరితో కలుపుగోలుతనంగా ఉండే రవి మరణాన్ని జీర్ణించుకోలేకుండా ఉన్నామన్నారు. మరణించిన వ్యక్తిని తేలేకపోయినా వారి కుటుంబానికి భరోసా కల్పించి అవసరమైన సహకారాన్ని ఎల్లప్పుడు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పిఎసిఎస్ చైర్మన్ జోగి గంటయ్య, పార్టీ నాయకులు పసుపులేటి రాంప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు పసుపులేటి నాంచారమ్మ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా పి. వి. ఫణి కుమార్ పదవీ బాధ్యతలు





**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శనివారం పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో బ్రాహ్మణులను విస్మరించారని మండిపడ్డారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు అయిన స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి వైసిపి నాయకులు అడ్డు తగిలిన విధానాన్ని ఎవరు మర్చిపోలేరన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిరుపేద బ్రాహ్మణులను ఆదుకున్నారు అన్నారు. అప్పట్లో చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్ కు 500 కోట్లు మంజూరు చేశారు అన్నారు. పేద బ్రాహ్మణులకు అప్పట్లో కార్లు కొనుక్కునేందుకు 50 శాతం సబ్సిడీ చంద్రబాబు ఇచ్చారన్నారు. విదేశీ విద్యకు 10 లక్షల రూపాయలు ఇవ్వటం కూడా జరిగింది అన్నారు. వేద విద్యను ప్రోత్సహించే విధంగా చంద్రబాబు కృషి చేశారన్నారు. బ్రాహ్మణులకు ప్రత్యేక క్రెడిట్ సొసైటీని ఏర్పాటుచేసి రుణాలు తక్కువ వడ్డీతో ఇచ్చారన్నారు. తిరిగి మరలా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తాము అన్నారు. అడిగిన ప్రతి ఒక్క బ్రాహ్మణుడికి బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలు అందిస్తామన్నారు.

త్వరలోనే మృతి చెందిన నిరుపేద బ్రాహ్మణులకు మట్టి ఖర్చులు అందిస్తామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా తనకోసం వచ్చిన ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, కొనకళ్ళ నారాయణరావు,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, ప్రముఖ ఎన్నారై, గొర్రె పాటి శ్రీనివాస్ చందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ఫణి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసున్న, బ్రాహ్మణ సంఘం నాయకులు, మోపర్తి సుబ్రమణ్యం, నందూరి సదాశివరావు, జొన్నలగడ్డ మాధవి, అంబటిపూడి సుబ్రహ్మణ్యం, తంగిరాల మిధున వ్యాస్, వడ్లమన్నాటి మారుతీ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి పారిశ్రామికవేత్తను కోల్పోవడం బాధాకరం : యార్లగడ్డ



**గన్నవరం, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మంచి పారిశ్రామికవేత్త ముక్కామల సురేంద్రబాబు ఆకస్మిక మరణం బాధాకరమని ఆయన లేని లోటు పారిశ్రామిక రంగానికి తెలుగుదేశం పార్టీకి తీర్చలేనిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఇటీవల మరణించిన సురేంద్రబాబు సంస్మరణ సభ శనివారం ఉదయం గన్నవరంలోని ఏపీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావ్ సురేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కుగ్రామం నుంచి వచ్చి పారిశ్రామిక రంగంలో చెరగని ముద్ర వేసిన సురేంద్రబాబు చిరస్మరణీయుడు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూరంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో సహా అనేకమంది అధికారం వచ్చిన వెంటనే మేము మీ పార్టీ అంటూ అధికార పార్టీవైపు రావడం సహజంగా చూస్తుంటామని కానీ సురేంద్రబాబు 2024 ఎన్నికల్లో తనకు బహిరంగ మద్దతు ప్రకటించి తన విజయం కోసం ఎంతగానో కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఏదైనా అవసరమైతే ఫోన్లో చెప్పమన్నా చెప్పకుండా నేరుగా వచ్చి కలిసి మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనంగా యార్లగడ్డ పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే సురేంద్రబాబు లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని సురేంద్రబాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కామినేని శ్రీనివాస్ తదితరులు సురేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# బైపాస్ రోడ్డు స్మశాన వాటిక స్నానాల ఘట్టానికి లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ చేయుత







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం బైపాస్ రోడ్డు హిందూ స్మశాన వాటిక లోని స్నానాల ఘట్టాన్ని పునర్మించి పంపులు షవర్ల కోసం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఉపాధ్యక్షులు విశ్రాంత విఆర్ఓ లంకిశెట్టి సాయిబాబు సాయి లక్ష్మి దంపతులు 72 వేల రూపాయలుతో అభివృద్ధి చేయటం అభినందనీయమని మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో స్మశానానికి కోటి రూపాయలతో అభివృద్ధి పరుస్తున్నట్లు ఆయన తెలియజేశారు.దాత లంకిశెట్టి సాయిబాబు మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం తమ కుటుంబ సభ్యులు అందరం కలిసి మొట్టమొదటి మార్చురి బాక్స్ ని అందించామని తెలియజేశారు. ప్రస్తుతం అంత్యక్రియలు అయిన తర్వాత స్నానానికి నగర ప్రజలు పడుతున్న ఇబ్బందిని ప్రత్యక్షంగా చూసి తన సొంత నిధులతో 72 రూపాయలు కేటాయించి స్నానాలు ఘటానికి కొత్త టైల్స్ కొత్త పంపులు షవర్లు వేయించినట్లు తెలియజేశారు. ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నంలో అన్ని మతాల యొక్క స్మశానాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలన్నారు. హిందూ స్మశాన వాటికకు స్తోమత ఉన్న నగర పెద్దలు సహకరించి అభివృద్ధి పరచాలని కోరారు.జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తూ నేడు నగర ప్రజల కోసం స్మశానంలో అభివృద్ధికి తమ సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ కి చివర గమ్యస్థానం స్మశానమని దానిని అభివృద్ధి పరచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లంకిశెట్టి హరినాథ్ బాబు, సుధాబత్తుల ప్రసాద్, ఎస్బిఐ విశ్రాంత ఉద్యోగి గరికిపర్తి లీలా ప్రసాద్, మాదిరెడ్డి బాబా, బొంతు కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ మందిర వార్షికోత్సవం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు సిఎస్ఐ చర్చి మూడవ మందిర వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు సిఎస్ఐ సంఘం, యూత్ వారు శనివారం తెలిపారు. ఈనెల 9న ఆదివారం ఉదయం 9 గంటలకు సిఎస్ఐ చర్చిలో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతారు. మధ్యాహ్నం ప్రేమ విందు ఉంటుందన్నారు. అందరిని ప్రేమతో ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.రవి, జి రాకేష్, కే కళ్యాణ్ సుందర్ రావు పాస్టర్ ఎన్ విమలమ్మ,సిఎస్ఐ పాస్టర్లు పాల్గొంటారని తెలిపారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వివాహ నిశ్చితార్థ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడికి చెందిన కొట్టే బాలకోటేశ్వరరావు, విజయలక్ష్మి కుమారుడు రవిసాయినాథ్ – నీలిమల వివాహ నిశ్చితార్థ వేడుకలు శనివారం విజయవాడలో జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం రూరల్ పోరటంనగర్

### చిత్తులాట చిత్తు చేసిన పోలీసులు

### ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా పెచ్చురిల్లిపోతున్న జూదగాళ్లు




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పోరాట నగర్ లో చిత్తులాటను చిత్తు చేసిన మైలవరం పోలీసులు 9 మందిని అదుపులోకి తీసుకుని 49 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన పోలీసులు1,15,600 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన ఎస్సై సుధాకర్ మైలవరం మండలం పోరా టనగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో జూదాలు నిర్వహన.. రెడ్డిగూడెం, మైల వరం, నూజివీడు ప్రాంతాలకు చెందిన పెద్ద ఎత్తున పాల్గొంటున్న జూదగా ళ్లుజూద శిబిర నిర్వహకుడు నూజివీడు మండలం సుంకొల్లు గ్రామవాసిగా సమాచారం ఒకొక్క వ్యక్తి నుంచి ఆటకు 500 నుంచి, రూ. 1000లు వసూ ళ్లు. కొన్నేళుగా ఆ వ్యక్తి కనుసనల్లోనే జూదాలూ నిర్వహణజూద శిబిరంపై దాడి చేసిన పోలీసులు పై నిర్వాహకుడు వీరంగం లక్షల్లో జూదాలూ కుటుం బాలు బలి అవుతున్నాయని ప్రత్యేకముగా ఏసిపి వై ప్రసాదరావు, సీఐ చంద్ర శేఖర్ ఎస్సై సుధాకర్, పోలీస్ సిబ్బంది కి అక్కడి ప్రజలు అభినందనలు తెలిపారు.

## తపాలా భీమా చెక్కు అందజేత



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని పసుమర్రు గ్రామానికి చెందిన ప్రభుదాసు గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌లో గ్రామీణ తపాలా జీవిత భీమా పాలసీ 2 లక్షల రూపాయలకు తీసుకుని ఇటీవల మృతి చెందాడు. దీంతో ఈ భీమా పాలసీకి నామినీగా ఉన్న ప్రభుదాసు తల్లి సామ్రాజ్యంకు శనివారం పోస్టల్ అధికారులు చెక్కును అందజేశారు. మచిలీపట్నం పోస్టల్ సూపర్నింటెండెంట్ బి. శ్రీనివాసరావు 3,41,883 రూపాయల క్లైమ్ చెక్కును పసుమర్రులోని ప్రభుదాసు నివాసానికి వచ్చి నామిని అయిన సామ్రాజ్యం కు అందజేశారు. గ్రామ ప్రజలందరూ తపాలా బీమా పాలసీ తీసుకొని తమ జీవితాలకు భద్రత కల్పించుకోవాలని ఈ సందర్భంగా శ్రీనివాసరావు గ్రామస్తులను కోరారు.



## కొనసాగుతున్న శ్రీ గంగానమ్మ సంబర మహోత్సవాలు




**గుడ్లవల్లేరు నవంబరు 08 మేజర్ న్యూస్:** దశాబ్దాల చరిత్ర కలిగిన గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబర మహోత్సవ వేడుకలను రెండో రోజు శనివారం కూడా వైభవంగా నిర్వహించారు. పోతురాజు గెడ, నాగ పడగలను గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి ఊరేగింపును నిర్వహించారు. భక్తులు ఈ ఊరేగింపుకు బ్రహ్మరథం పట్టారు. దేవస్థాన అభివద్ధి కమిటీకి చెందిన ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్లు వల్లభనేని కష్ణప్రసాద్(నాని), పోలవరపు వెంకట్రావు, మురాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి సమయాలలో “స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో”





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు అదికారులు వారి వారి సిబ్బందితో కలిసి ది.07/08-11-2025న రాత్రి/ తెల్లవారుజాము సమయంలో (02.00 గంటల నుండి 05.00 గంటల వ్యవధిలో) మాచవరం మహానాడు రోడ్డులో, సత్యనారాయణ పురం శారదా కళాశాల సమీపంలో, భవానిపురం గొల్లపూడి హైవే సమీపంలలో, తిరువూరు హైవే సమీపంలో, జి. కొండూరు హైవే సమీపంలలో పోలీసు అధికారులు స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ముఖ్య ప్రదేశాలలో వాహన తనిఖీలను చేయడం జరిగింది. రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున అనగా 2 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు, ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపధ్యంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాల వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు.



# అత్యధికంగా దేవస్థానాలకు వెల్లువెత్తిన విరాళాలు



**గుడ్లవల్లేరు నవంబర్ 8 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ దేవస్థానాల జీర్ణోద్ధరణ పనులకు పలువురు దాతల నుంచి విరాళాలు ఆదివారం అత్యధికంగా వెల్లువెత్తాయి. కొసరాజు శ్రీనివాసరావు జ్ఞాపకార్ధం వారి సతీమణి, మాజీ ఎంపీపీ కొసరాజు విజయ భారతి రూ.10,232, ఆరెకపూడి లక్ష్మి నారాయణ హరీష్ చౌదరి రూ.5,116, పరుచూరి శ్రీరఘు, తేజస్వి(కత్తార్)లు రూ.10,116, పరుచూరి అరవింద్, రమ్యశ్రీ రూ.10,116, ఎర్నేని వసంత లక్ష్మి(యూఎస్ఏ) రూ.5,116, మేరుగు పెరుమాళ్ళరావు రూ.5,116, వెలగపూడి హరేంద్రబాబు, భానుమతి రూ.20వేలు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్య చౌదరి రూ.65వేలు, కోడె వెంకటేశ్వరరావు రూ.10వేలు, ఎనిగళ్ల సత్యనారాయణరావు రూ.10,116, చాపరాల గోపాల కృష్ణారావు జ్ఞాపకార్థం రూ.5,116, అల్లూరి సత్యనారాయణ(చంటి) రూ.5,058, బొర్రా శ్రీనివాసరావు రూ.5వేలు, అడుసుమిల్లి బసవేశ్వరరావు, వజ్రమ్మ జ్ఞాపకార్థం కుమారులు రూ.10,125, అడుసుమిల్లి రామమోహనరావు జ్ఞాపకార్థం వారి భార్య స్మతి సుధా రూ.10,125, అడుసుమిల్లి ఈశ్వరరావు, బాలకోటేశ్వరి కుమారులు శ్రవణ్ కుమార్, కళ్యాణ చక్రవర్తి రూ.10,125, అడుసుమిల్లి వీరయ్య చౌదరి, కౌసల్యా దేవి దంపతుల కుమారులు ఆదిత్య, హక్షిత్‌లు రూ.10,125, ఎమ్ఎల్వీఎస్ కుటుంబరావు(గుడివాడ) రూ.5వేలు, తాటాకుల అంకినీడు రూ.5,116, సూరపనేని రత్న కుమారి రూ.12,001, వడ్లమూడి విజయలక్ష్మి రూ.5వేలు, కేవీఆర్(గుడివాడ) రూ.5వేల విరాళాల్ని అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్లు వల్లభనేని కష్ణప్రసాద్(నాని), పోలవరపు వెంకట్రావు, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి, కోగంటి రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు..



## మండవ జానకిరామయ్య మృతి పాడి పరిశ్రమకు తీరని లోటు

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య మృతి పాడి పరిశ్రమకు తీరని లోటని ఆ సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. హనుమాన్ జంక్షన్ లోనే కాకాని కళ్యాణ మండపం ప్రాంగణంలో శనివారం ఎండీ కొల్లి ఈశ్వరబాబులతో కలిసి జానకిరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి రెండు నిమషములు మౌనం పాటించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి మండవ జానికిరామయ్య కృషి ఎనలేనిదన్నారు. పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సంక్షోభ సమయంలో ఆయన చూపిన నాయకత్వ స్ఫూర్తి ఆదర్శనీయమన్నారు. సుదీర్ఘ కాలం చైర్మన్ గా డెయిరీని విజయ పథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఆయన చొరవతో వి ఆర్ ఎస్ పథకాన్ని అమలు చేసి యూనియన్ను స్థిరపరిచిన తీరు ఆదర్శప్రాయమన్నారు.

## భక్త కనకదాసుకు నివాళులర్పించిన జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం భక్త కనకదాసు జయంతి సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కురుబ గౌడ దాస సమాజానికి ఆరాధ్య దైవంగా నిలిచిన భక్త కనకదాసు కర్ణాటకలోని గొప్ప భక్తుడు, ఆధునిక కవి, యోధుడు అని, నలచరిత్ర, హరిభక్తిసార, మోహన తరంగణి, రామ ధ్యాన చరిత్రే వంటి రచనలు చేసి సాహిత్యంతో సామాజిక విప్లవం సాధించవచ్చని నిరూపించిన మహానుభావుడు అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, నగర మున్సిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, జిల్లా వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, పలువురు కలెక్టరేట్ ఉద్యోగులు, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తరతరాలుగా మన దేశాన్ని ఏకం చేసిన గొప్ప గీతం వందేమాతరం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వందేమాతర గీతం ఆలపిస్తే దేశ ప్రజల హృదయాలు ఉప్పొంగుతాయని అలాంటి మహత్తర గీతానికి 150 సం.లు పూర్తయిన సందర్భంగా, దేశవ్యాప్తంగా ఒక సంవత్సరం పాటు ఉత్సవాలు నిర్వహించడం మరపురాని అనుభూతిని అందిస్తోందని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. తరతరాలుగా మన దేశాన్ని ఏకం చేసిన వందేమాతర గీతం 150 ఏళ్ల మహోత్సవాన్ని కానూరు గ్రామంలో అత్యంత వైభవంగా గోపు సత్యనారాయణ గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తరతరాలుగా మన దేశాన్ని ఏకం చేసిన గొప్ప గీతం వందేమాతరం అని,150 ఏళ్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. 1875లో బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన ఈ గేయం, స్వాతంత్ర్య సమరయోధుల హృదయాల్లో జ్వాల రేపిన నినాదంగా, ధైర్యం, ఐకమత్యం, త్యాగం,దేశభక్తి యొక్క శాశ్వత చిహ్నంగా చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. వందేమాతరం కేవలం జాతీయ గేయం మాత్రమే కాదు, అది మన దేశ హృదయస్పందన అన్నారు. దేశంపై మనకున్న అచంచల ప్రేమకు, ప్రతీక అని అన్నారు. సెక్రెటరీ శ్రీహరి, దివి మహేష్, పీత రాము, బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, వి.చిన్నా, సత్యనారాయణ, ఎస్.నరసింహరావు అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా బుక్ కీపర్, సచివాలయ సిబ్బంది ఆశ వర్కులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత బాలుడికి “మైత్రి” చేయూత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మైత్రి ఫౌండేషన్ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సాహో అనిపించుకుంది. పెడన మండలం రాజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన బైలపాటి అంకమ్మరావు కుమారుడు బైలపాటి హర్షవర్ధన్ బాబు వయస్సు 12 సంవత్సరాలు గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ నిరంతర వైద్య చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబం చేసిన అభ్యర్థన మేరకు,ఫౌండేషన్ బృందం వారి కుటుంబాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితిని అంచనావేసి సాయం చేయాలని నిర్ణయించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం రెండు నెలలకు సరిపడా సుమారు 10,000 రూపాయల విలువైన మందులు కొనుగోలు చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గౌరవాధ్యక్షులు ఏ.ఆర్.కే. వరప్రసాద్, ఉపాధ్యక్షులు రిలాక్స్ టీ ప్రసాద్, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్, సభ్యులు రామకృష్ణ మాస్టారు పాల్గొని తమ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబం మైత్రి ఫౌండేషన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, ఈ సాయం తమకు కొత్త ఊపిరి పోసిందని తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మానవత్వం తమకు మార్గదర్శి అని తాము ఎల్లప్పుడూ ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాం” అని తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వరునికి మొక్కుబడుల చెల్లింపు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ నవంబరు 08:** డోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో శనివారం స్వామివారి సన్నిధిలో తాకిడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వేలాది మందికి అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ధర్మకర్తలు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్ధికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు.

# వీధి కుక్కలకు ప్రత్యేక ఆహారం పెట్టు ప్రదేశాల ఏర్పాటు






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలకు ప్రత్యేక ఆహారం పెట్టు ప్రదేశాల ఏర్పాటు చేసినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగర పరిధిలోని వివిధ ప్రాంతాలలో వీధి కుక్కల కోసం ప్రత్యేకంగా ఆహారం పెట్టు ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు దీనిని గమనించి కేవలం కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే వీధి కుక్కలకు ఆహారం పెట్టవలెనని నగర ప్రజలను కోరారు. నగరంలోని వీధి కుక్కలను ఇప్పటికే అజిత్ సింగ్ నగర్ లో ఉన్న ఆపరేషన్ థియేటర్లలో యాంటీ బర్త్ కంట్రోల్ నిర్వహిస్తూ ప్రత్యేక వాక్సినేషన్ డ్రైవ్లు చేస్తూ వీధి కుక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా నగర ప్రజలకు వీధి కుక్కలు దాడి చేయకుండా ఉండేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రస్తుతం నగర పరిధిలోని 61 ప్రాంతాలలో వీధికుక్కల కోసం ఆహారం పెట్టు ప్రదేశాలను గుర్తించి ఫీడింగ్ జోన్లు ఏర్పాటు చేశామని, రానున్న కాలంలో మరిన్ని పెంచనున్నామని తెలిపారు. నగర ప్రజలు కూడా దీనికి సహకరించి కేవలం వీధి కుక్కలకు ఆహారం పెట్టు ప్రదేశాలలోనే ఆహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన నేపధ్యంలో వినూత్న కార్యక్రమాలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ది 08-11-2025 న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశముల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షిరీన్ బేగం పర్యవేక్షణలో నగరంలోని ముఖ్య జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నియమ నిభందనలు, హెల్మెట్ ధరించడం వలన కలుగు ఉపయోగాలపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు హెల్మెట్ ధరించి బైకులను నడిపిన వారిని, సీట్ బెల్ట్ ధరించిన వాహన దారులను, యూనిఫాం ధరించిన ఆటో డ్రైవర్లను, మోటారు వాహన చట్టాలను గౌరవించిన వాహనదారులను అభినందిస్తూ రోజా పూలను అందించడం జరిగింది.ఈ క్రమంలో సదరు వాహనదారులు ఇతర వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా వారిని ప్రోత్సహిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా చట్టాన్ని గౌరవిస్తూ, ప్రాణానికి విలువనిస్తూ సమాజానికి ఆదర్శంగా హెల్మెట్ ధరించిన, చట్టాలను గౌరవించిన వాహనదారులను అభినందిచడం జరిగింది. అదేవిధంగా రోడ్డు ప్రమాదములను నివారించుటకు సమాజంలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా చట్టాలను గౌరవిచాలని, ప్రతిఒక్కరూ తమతమ గమ్య స్థానములకు సురక్షితంగా వెళ్ళేందుకు రహదారి నియమ నిభందనలకు అనుగుణంగా మోటారు వాహన నిబంధనలను పాటిస్తూ వాహనములను నడపాలని తెలిపినారు. స్వీయ భద్రతే కుటుంబ భద్రత అని గుర్తు చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.





## చేనేత కుటుంబాలకు ప్రభుత్వ సాయం పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను కారణంగా పని దినాలు కోల్పోయిన చేనేత కార్మికులకు 287 మందికి ప్రభుత్వ సహాయం పంపిణీ చేశారు. శనివారం ఘంటసాల ఘోటకంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ విచ్చేసి ఒక్కొక్క కార్మికునికి 50 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, లీటర్ పామాయిల్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడిన కుటుంబాలకు అండగా నిలిచేందుకు సాయమందిస్తుందని వివరించారు. తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ చేనేత అండ్ జౌళి శాఖ వారు పంపిణీ లిస్టు ప్రకారం వీటిని పంపిణీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, పిఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వోలు మట్టా ఆంజనేయులు, లక్ష్మీ తిరుపతమ్మ, శ్రీనివాస్, మహేష్, డీలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాష, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలి

### అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు వారు ప్రతి ఒక్కరూ తమ బిడ్డలకు తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లాలోని నంబూరులో ఉన్న వీవీఐటీ వర్సిటీలో మూడు రోజుల పాటు జరిగే 'బాలోత్సవ్ ప్రపంచ తెలుగు బాలల పండగ- 2025'కు బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ భాష నశిస్తే జాతి నశిస్తుందనే సత్యాన్ని గుర్తెరగాలని పిలుపునిచ్చారు. నేటితరం పిల్లలు చాలామంది తెలుగులో తమ పేరు తాము తప్పులు లేకుండా రాసే పరిస్థితుల్లో లేకపోవడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగని మనం ఇంగ్లిష్ భాషకు వ్యతిరేకంగా కాకుండా ఆంగ్ల భాషను పిల్లలకు నేర్పిస్తూనే మన తెలుగుపై కూడా మమకారం పెంచుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందన్నారు. బాలోత్సవంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. వీవీఐటీ వారు మన తెలుగు జాతి, భాష, సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో బాలోత్సవ్ నిర్వహించటం ప్రశంసనీయం అన్నారు. పిల్లలు స్నేహబంధాలు పెంచుకోవడానికి ఇదో మంచి వేదిక అన్నారు. వందేమాతర గీతం రచించి 150 ఏళ్ల సంబరాలు ఘనంగా జరుపుకుంటున్న ఈ మహోన్నత సందర్భంలో ప్రతి భారతీయుడు వందేమాతరం.. మనదే భారతం అంటూ దేశ మహోన్నతికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు.ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఏపీఎన్ ఆర్టీఎస్ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్, వీవీఐటీ చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ఆచార్య రాంబాబు కొడాలి, వీవీఐటీ రిజిస్ట్రార్ మల్లికార్జునరెడ్డి, బాలోత్సవ్ సమన్వయకర్త కె.గిరిబాబు పాల్గొన్నారు.

# భవాని దీక్షల విరమణ సందర్భంగా టెంపుల్, పోలీస్ అధికారులతో సమీక్షా





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ది.11.12.2025 తేదీ నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం ది.15.12.2025 తేదీన జరుగు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది భక్తులు అమ్మవారి మాలా ధారణ చేసి ఇరుముళ్లను (దీక్షా విరమణ) సమర్పించుకోవడానికి విజయవాడ వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ రోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన అధికారులు, ఇతర పోలీస్ అధికారులతో భవాని దీక్ష విరమణ బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ది.11.12.2025 తేదీ నుండి ది.15.12.2025 తేదీ వరకు భవాని దీక్ష విరమణలకు చేయి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, హోల్డింగ్ ఏరియాలను ఉపయోగించుకుని క్యూలైన్లలో రద్ది, స్నానఘాట్ల వద్ద రద్దీ, ప్రసాదం కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించి భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా, గిరి ప్రదక్షణ సమయంలో భవాని భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలుగుకుండా, సామాన్య ప్రజలు, వాహనధారులు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కూలంకషంగా చర్చించడం జరిగింది.

అదేవిధంగా వృద్ధులు దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసేవిధంగా, భక్తులు త్వరితగతిన క్యూలైన్లలో కలిసే విధంగా భక్తుల సౌకర్యార్థం అవసరమైన ప్రదేశాలలో ఫూట్ ఓవర్ బ్రిడ్జ్ లను ఏర్పాటు చేయుట గురించి చర్చించారు. గిరి ప్రదక్షణ సమయంలో ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా భవాని దీక్ష విరమణ చేయడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం, సమాచార నిమిత్తం, వారికి మెరుగైన సౌకర్యాలు అందించడానికి వీలుగా గత సంవత్సరం రూపొంధించిన ప్రత్యేకమైన యాప్ ను ఆధునీకరణం చేసి దానిలో భక్తులకు అమ్మవారి దర్శనం వివరాలు, ముందస్తు సమాచారం, ప్రసాదలను ఆన్లైన్ ద్వారా ముందుగా బుక్ చేసుకునే విధంగా, బుక్ చేసుకున్న వారికి ప్రసాదాలు కౌంటర్‌లో త్వరగా ఇచ్చేవిధంగా, పార్కింగ్ ప్రదేశాలు, మెడికల్ పాయింట్లు, త్రాగునీరు ప్రదేశాలు, సమాచార కేంద్రం, గిరి ప్రదక్షణ, దర్శన సమయాలు పూజా విధానం మొదలగు అంశాలు అన్ని యాప్‌లోనే ఉండేవిధంగా చూసుకోవాలని, దీని ద్వారా భవాని భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి, అంతేకాకుండా విరమణ నిమిత్తం వచ్చు భక్తులకు ఒక యాప్ లోనే పూర్తి సమాచారం అందే విధంగా ఉండేలా యాప్‌ను రూపొందించాలని దేవస్థాన ఐటీ అధికారులకు సూచనలు చేసినారు. దీని ద్వారా దీక్ష విరమణకు వచ్చిన భక్తులు సులభంగా సమాచారం తెలుసుకుని త్వరితగతిన వారి వారి గమ్యస్థానాలకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించిన వారము అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతో పాటు, డి.సి.పి. కృష్ణ కాంత్ పాటిల్, టెంపుల్ ఈ.ఓ. శ్రీనానాయక్, ఎ.డి.సి.పి జి.రామకృష్ణ, ఏ.సి.పి. దుర్గారావు, ఇన్‌స్పెక్టర్ గురు ప్రకాష్, దేవస్థాన అధికారులు, దేవస్థాన ఐ. టి & ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 20న మహాధర్నాను జయప్రదం చేయండి

### ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదగ



**విజయవాడ మేజర్ న్యూస్ :** నవంబర్ 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదగ పిలుపునిచ్చారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడి అని, ఆ దాడికి పాల్పడిన సనాతన మనువాది రాకేష్ కిషోర్‌ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రామాయణంలో బ్రహ్మణాధిపత్యానికి బానిసత్వం చేసి, తమ జాతుల్ని నాశనం చేసుకున్న వాలిని చంపించిన సుగ్రీవున్నీ – రావణుణ్ని చంపించిన విభీషణున్నీ చూశాం, మంత్రోచ్చరణ చేసినందుకు శంభూకుని తలనరికిన రామున్నీ చదివాం.. అక్షరాల నేడు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాపై జరిగిన దాడి కూడా ఆ కోవకే వస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ దాడికి నిరసనగా ఈ నెల 20వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు అందరూ కలిసి కదలి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం మహా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లంకబుజ్జి మాదిగ, టీడీపీ రాష్ట్ర నాయకులు పరిశపోగు రాజేష్, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయకుమార్ మాది, కుమరాల శ్రీను మాదిగ, బద్దేటి రాజు మాదిగ, మాతాంగి సంజయ్ మాదిగ, చిరుమల లలిత మాదిగ, కారుమూరి బెనర్జి, కారసాని వీరబాబు పాల్గొన్నారు.

## భక్త కనకదాస జీవితం ఆదర్శనీయం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తత్వజ్ఞానాన్ని పామరులకు అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో రచనలు చేసిన ప్రముఖ తత్వవేత్త సంగీతకారుడు స్వరకర్త భక్త కనకదాస జీవితం నేటి తరానికి ఆదర్శదాయకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కనకదాస జయంతి వేడుకులకు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ హాజరై కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామధ్యాన చరిత్ర, మోహన తరంగిణి వంటి ప్రధాన రచనలు ఎంతో ప్రాచుర్యం పొందాయాని కనకదాస జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. 20 సూత్రాల పథకం చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షను రూపుమాపడంలో కనకదాస రచనలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆయన జయంతిని పరస్కరించుకుని రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. డిఆర్వో ఎం. లక్ష్మీనర సింహాం, జిల్లా బిసీ సంక్షేమ అధికారిణి డి. లక్ష్మీదేవి, డివిజనల్ సంక్షేమ అధికారులు ఆర్. రవిప్రసాదరావు, పి.శ్రీనివాసరావు, వార్డెన్లు ఎం.రజని, విజయ దుర్గ, మేరి జాన్సన్, సూపరింటెండ్ పి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

### వీయంసీలో శ్రీ కనకదాస్ జయంతి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** భక్త కనకదాసు ప్రధాన రచనలు కన్నడంలో రచించిరట్లు అదనపు కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు తెలిపారు. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద శ్రీ కనకదాసు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్) ఏ.రవీంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భక్త కనసాదాసు 516వ జయంతి వేడుకలలో సందర్భంగా భక్త కనకదాసు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకునే ఆవశ్యకత ఉందని, కనకదాసు నరసింహ స్తోత్రం, రామధ్యాయ మంత్రం, మోహన తరంగిణి అనే వాటిని రచించినట్లు వివరించారు. నలచరిత్ర, హరిభక్తిసార, తదితర రచనలను కన్నడంలో రచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) ఏ.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




### వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక బాలాజీనగర్‌లోని సుధాకర్స్ మహిత ఆంగ్లమాధ్యమ పాఠశాలలో శనివారం జరిగిన స్టూడెంట్ లెడ్ మూమెంట్ లో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో పాఠశాల చైర్మన్ జె. సుధాకర్ రెడ్డి, డైరక్టర్ డి.వరలక్ష్మి, డీన్ బి. సురేష్, అకడమిక్ కొఆడినేటర్ యస్. గంగా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

### కార్తీక వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు టౌన్‌లో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు స్వయంగా వడ్డన చేయడంతో పాటు భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999